నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com

## ఈద లచ్చయ్య మృతి బాధాకరం



- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ పరిధిలోని లక్కినేనిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు ఈద లచ్చయ్య (75)మృతి బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం లక్కినేనిగూడెం గ్రామంలో ఈద లచ్చయ్య మృత దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈద లచ్చయ్య చిన్ననాటి నుండి తాను చనిపోయేంతవరకు ఎర్రజెండా నీడలో ఉండి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి అని, పార్టీకి తీసిన సేవలు కొనియాడారు. లచ్చ య్యకు నివాళు లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య. మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, ఉషయ్య రమేష్, వెంకన్న దోటి యాదయ్య శివలింగం పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల టౌన్



చిట్యాల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భవిత ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె కరుణాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. వివిధ పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీదేవి, ప్రత్యేక శిక్షకులు ఆవుల గీత, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి, సరిత, జాన్, ప్రవళిక పాల్గొన్నారు.






# మునుగోడులో కాంగ్రెస్‌కు అత్యధిక లీడ్

- కూసుకుంట్లకు పనిచేయని రూ.570 కోట్ల నిధుల మంజూరు మంత్రం
- రాజన్నకు పనిచేసిన రాజీనామా ప్రసంగం
- మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో కాంగ్రెస్‌కు లీడ్
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 40,138 మెజార్టీతో ఘనవిజయం
- అసెంబ్లీ ఫలితాలతో సర్పంచ్ ఎంపీటీసీ ఆశావాపులలో జోష్

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా ఒక్క మండలంలో కూడా బీఆర్ఎస్‌కు మెజార్టీ రాకుండా అన్ని మండలాలలో కాంగ్రెస్ కు మెజార్టీ రావడంతో బీఆర్ఎస్ నాయకులకు తల పట్టుకున్నంత పని అయింది. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో గెలుపొందిన ఎమ్మెల్యే కూసుకుంటా ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజవర్గ అభివృద్ధికి 570 కోట్ల నిధులు తెచ్చానని ప్రచారం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది . మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజీనామా చేశానని చెప్పిన రాజన్న మాటలనే నియోజవర్గ ప్రజలు నమ్మి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 40,138 మెజార్టీ తో మరోసారి పట్టం కట్టారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే మునుగోడు మండలం 8,354 అత్యధిక మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకుల్లో జోష్ నింపింది. ఈ అసెంబ్లీ ఫలితాలు రాబోయే సర్పంచి, ఎంపీటీసీ ఎన్నికలకు పోటీకి సిద్ధమవుతున్న నాయకులు ఇప్పటి నుంచి గ్రామాలలో ఫలితాల ఆధారంగా ఆశావాములు తమ అడుగును వెయ్యాలా లేదా విధంగా గ్రామాలలో వచ్చిన ఫలితాలను పరీక్షించుకునే పనిలో నిమగ్నమయ్యారు. మునుగోడు నియోజకవర్గం లో మొత్తం ఏడు మండలాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై మండలాల వారిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వచ్చిన 40138 మెజార్టీ ఓట్లలో మునుగోడు మండలంలో 8,354 ఓట్లు, చౌటుప్పల్ మండలంలో 7,505 ఓట్లు, గట్టుప్పల్ మండలంలో 2,435 ఓట్లు, చండూరు మున్సిపాలిటీ, రూరల్ కలిపి మొత్తం 5,426 ఓట్లు, నారాయణపూర్ మండలంలో 5,653 ఓట్లు, మర్రిగూడ మండలంలో 4,311ఓట్ల మెజార్టీ సాధించారు. దీంతో గ్రామాలలో అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన నాయకులు విడుదలైన ఫలితాలను అంచనా వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

**గ్రామాల వారిగా వచ్చిన లీడ్**

| | |
|---|---|
| 1కాల్వలపల్లి | -619 |
| 2 పులిపలుపుల | -452 |
| 3 గంగోరి గూడెం | -9 |
| 4 జమస్తాన్ పెల్లి | -4 |
| 5 సింగారం | -338 |
| 6 కచలాపురం | -111 |
| 7 రత్తిపల్లి | -62 |
| 8 ఊకోండి | -553 |
| 9 పలివెల | -474 |
| 10 ఇప్పర్తి | -325 |
| 11 కిష్టాపురం | -18 |
| 12 కోతులారం | -19 |
| 13 చల్మెడ | -426 |
| 14 కల్వకుంట్ల | -66 |
| 15 కొంపెల్లి | -580 |
| 16 చీకటిమామిడి | -263 |
| 17 ఎల్గాలగూడెం | -276 |
| 18 చోల్లేడు | -117 |
| 19 మునుగోడు | -1718 |
| 20 రావి గూడెం | -62 |
| 21 జక్కలవారిగూడెం | -41 |
| 22 గుండ్లోరి గూడెం | -37 |
| 23 గూడపూర్ | -69 |
| 24 కొరటికల్ | -710 |
| 25 దుబ్బ కాల్వ | -113 |
| 26 సోలిపురం | -87 |

**నియోజకవర్గంలో అభ్యర్థులకు పోలైన ఓట్లు**

| | |
|---|---|
| 1 కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (కాంగ్రెస్) | -119624 |
| 2 కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (బి ఆర్ఎస్) | -79034 |
| 3 చలమల కృష్ణారెడ్డి (బిజెపి) | -22319 |
| 4 దోనూరి నర్సిరెడ్డి (సిపిఎం) | -2451 |
| 5 ఏ .వెంకటేశం (బి ఎస్ పీ) | -62 |
| 6 ఏ .వేణు కుమార్ (బి ఎల్పి ) | -222 |
| 7 ఏర్పుల గాలయ్య ( డిఎస్ పి ) | -1708 |
| 8 కే .ప్రభాకర్ రెడ్డి ( ఏ డి ఆర్ పి ) | -368 |
| 9 కె.వి .గౌడ్ ( ఎస్ జె పి ఐ ) | -167 |
| 10 కే .శివకుమార్ (యువ తులసి ) | -150 |
| 11 కేఎస్ ప్రజాపతి (ఎస్ ఎస్ కె పార్టీ) | -164 |
| 12 జై .కృష్ణ (టి ఆర్ సమితి) | -117 |
| 13 నరసింహ గిరి (బి ఆర్ సోషలిస్ట్) | -128 |
| 14 ఎస్. సురేష్ (విఆర్ పార్టీ) | -271 |
| 15 బి .నరేష్ (ఎస్ సి పార్టీ) | -704 |
| 16 ఏ. శ్రీనివాసులు (బీసీవై పార్టీ) | -1085 |
| 17 ఏ. వెంకటేశ్వర్లు (స్వతంత్రం) | -915 |
| 18 ఏ. సికిందర్ నాయక్ (స్వతంత్ర) | -344 |
| 19 యు .మల్లేష్ (స్వతంత్ర) | -217 |
| 20 కే .చందర్ (స్వతంత్ర ) | -116 |
| 21 కే. యాదయ్య (స్వతంత్ర) | -91 |
| 22 కే .వెంకటయ్య (స్వతంత్ర ) | -47 |
| 23 కే .యాదయ్య (స్వతంత్ర) | -31 |
| 24 జి. విజయ్ కుమార్ (స్వతంత్ర) | -187 |
| 25 సిహెచ్ .శివకుమార్ (స్వతంత్ర) | -63 |
| 26 డి. పరుశురాం (స్వతంత్ర ) | -51 |
| 27 నరేంద్ర వి (స్వతంత్ర) | -49 |
| 28 నర్రి స్వామి (స్వతంత్ర ) | -47 |
| 29 పి. వినోద్ కుమార్ (స్వతంత్ర) | -220 |
| 30 బి .వెంకటయ్య (స్వతంత్ర ) | -151 |
| 31 బివిఆర్ (స్వతంత్ర) | -345 |
| 32 ఎం. వెంకటేశ్వర్లు (స్వతంత్ర) | -345 |
| 33 ఎం .చందు (స్వతంత్ర) | -392 |
| 34 కుమార్ .ఎం (స్వతంత్ర ) | -311 |
| 35 వై .పరమేష్ (స్వతంత్ర) | -89 |
| 36 వి .వెంకట్ రెడ్డి (స్వతంత్ర ) | -57 |
| 37 సత్యనారాయణ . ఆర్ (స్వతంత్ర) | -17 |
| 38 సత్తయ్య (స్వతంత్ర ) | -40 |
| 39 ఏ . హరిప్రసాద్ (స్వతంత్ర) | -200 |
| 40 నోటాకు | -849 |

# వీఎన్ స్ఫూర్తితో పోరాడుతాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
- దొడ్డి కొమరయ్య భవనంలో మల్లు వెంకట నరసింహారెడ్డి 19వ వర్ధంతి
- ఘనంగా జోహార్లు అర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ సాయుధ పోరాట యోధులు సిపిఎం నల్గొండ జిల్లా ఉద్యమ నిర్మాత లలో ఒకరు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలలో ఉండి పనిచేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

మంగళవారం దొడ్డి కొమురయ్య భవన్లో కామ్రేడ్ మల్లు వెంకట్ నరసింహ రెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన వారి హక్కుల రక్షణ కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి పట్టి నాటి నైజాము ప్రభుత్వాన్ని పారదోలిన వీరుడని కొనియాడారు. వారి ముందు చూపుతోనే నల్లగొండకు రైల్వే లైన్, సాగర్ ప్రాజెక్టు సాధించడానికి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో తెలంగాణలో పేదలకు ఇంటి స్థలం, రైతాంగానికి గిట్టుబాటు ధర, ఉపాధి హామీ రక్షణ, మహిళలు మైనారిటీల హక్కుల రక్షణ కోసం సిపిఎం పనిచేస్తుందని తెలిపారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ప్రధానం కాదని ఫలితాలు ఎలా ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తామని తెలిపారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం కృషి చేయాలని కోరారు. సీపీఐ(ఎం) పోటీ చేసిన నియోజకవర్గాల్లో ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, పి. నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, నలుపరాజు సైదులు, పుప్పాల మట్టయ్య, గిరిబాబు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

### మల్లు వెంకట నర్సింహా రెడ్డి కృషి మరువలేనిది: తుమ్మల వీరారెడ్డి



**చిట్యాలటౌన్:** కమ్యూనిస్టు కార్యకర్తలను తయారు చేయటంలో మల్లు వెంకట నర్సింహా రెడ్డి కృషి మరువలేనిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో అమరజీవి మల్లు వెంకట నర్సింహా రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య విదానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడిగా నిలిచారని కొనియాడారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులుగా, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గా పనిచేసి ఎన్నో రకాల నిర్బంధాలను ఎదుర్కొని పార్టీని బలోపేతం చేశారని అన్నారు.ముందుగా వి.యన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్,బీ.ఆర్.ఎస్ పార్టీ ల ప్రలోభాలకు ఆశపడి ప్రజలు మరోసారి మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, యస్ ఆర్ వెంకటేశ్వర్లు,పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు, వంటెపాక వెంకటేశ్వర్లు,మల్లం మహేష్, అరూరి శ్రీను,జిట్ట సరోజ, జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, లూర్థు మారయ్య,లకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ:** మల్లు వెంకట్ నరసింహ రెడ్డి జీవితం ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. మంగళవారం స్థానిక



సీపీఐ(ఎం) కార్యాలయంలో విఎన్ 19 వర్ధంతి సభ నిర్వహించారు విఎన్ చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీ నిర్మాణం కోసం విశేష కృషి చేశారన్నారు నిరంతరం ప్రజా జీవితంలో ఉండి పార్టీ బలోపేతం కోసం పాటుపడ్డారు అన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు రాజులేని పోరాటాలు చేశారని ఆయన పోరాట స్ఫూర్తితో కార్యకర్తలు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం పాటు పడలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు నూకల జగదీశ్ చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, కోడిరెక్క మల్లయ్య, సత్యనారాయణ రావు, రామారావు, ఎండి ఖరీం, శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి స్టేజి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మోట కొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన పిట్టల రామచంద్రయ్య 42 సంవత్సరాలు (ముదిరాజ్ ) , చాడ గ్రామంలో పనులు దొరకకపోవడంతో నాలుగు సుమారు నాలుగు సంవత్సరాల క్రితం భువనగిరిలో కూలి పనులు చేసుకుంటూ భార్యతో ఇద్దరు పిల్లలతో కలిసి జీవన కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో తన సొంత గ్రామం చాడ గ్రామంలో నూతన ఇంటి నిర్మాణం చేపట్టారు. కాగా మంగళవారం రాత్రి తన ఇంటి పనులు చూసుకొని తిరిగి టివిఎస్ ఎక్సెల్ పై భువనగిరికి వస్తుండగా మార్గమధ్యంలో ముస్త్యాలపల్లి స్టేజి వద్ద ఎదురుగా వస్తున్న కారును ప్రమాదవశాత్తు ఢీకొనడంతో రామచంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. బాగా మృతునికి భార్య, ఇద్దరమ్మాయిలు ఉన్నారు. అందరూ కూలినాలి చేసుకొని బతికేవారు. ఎవరికి పెళ్లి కాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## కాంగ్రెస్ విజయోత్సవ సభ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ శాసనసభ్యులుగా వేముల వీరేశం భారీ మెజార్టీ గెలవడంతో చిట్యాల పట్టణంలోని ముప్పమల్లారెడ్డి ఫంక్షన్‌హాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభను ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని బూతులు మెజార్టీ రావడంతో బూత్ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నాయకులకు రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో, నామినేటెడ్ పోస్ట్‌లో తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. త్వరలో విజయోత్సవ సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, కోనేటి కృష్ణ,శేపూరి మారయ్య, ఏర్పుల పరమేష్, జిట్టా చంద్రకాంత్, బోడ స్వామి, ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం,బొబ్బలి రామ్ రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి,జంపాల వెంకన్న పాల శివ, చేపూరి సుదర్శన్, జిట్ట చిన్నస్వామి, కొసనం అశోక్, దేశపాక రాజేష్, జేరిపోతుల సత్యనారాయణ, రావుల మల్లారెడ్డి,,కుమ్మడాల నర్సిరెడ్డి,జిట్టా బిక్షం, ఎండి ముబీన్, కుక్కల దిలీప్, గంగాపురం గణేష్,తాండూరు చంద్రం, కన్నబోయిన మహాలింగం, అక్కన పెల్లి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## చింత శ్రీనివాస్ రెడ్డి రాజీనామా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు కు పంపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. రైతుల పక్షాన నిలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, నూతనంగా ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల ప్రయోజనాల కోసం పని చేయాలని కోరారు.

# నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

ఎండి యూసఫ్ జానీ
నవతెలంగాణ-కేతపల్లి

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును అత్యధిక మెజార్టీతో గెలిపించిన నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసఫ్ జానీ అన్నారు. కేతపల్లి లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు .నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం ని అధిక మెజార్టీతో గెలిపించి న ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు . తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇవ్వటం తెలంగాణ అమరవీరులకు నిజమైన నివాళి ఇచ్చినట్లు అయిందని అన్నారు .మలి దశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి రోజున నయా నిజం కెసిఆర్ పాలనకు చరమ గీతం పాడినందుకు తెలంగాణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాధించుకున్న తెలంగాణ లో ప్రజల ఆకాంక్ష లకు విరుద్ధంగా నియంతృత్వ పాలన సాగించిన కెసిఆర్ కు తగిన గుణపాఠం చెప్పారు అని అన్నారు.సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం అందిస్తుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే విశ్వసనీయతకు మారుపేరు ఇచ్చిన మాట తప్పకుండ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వడం అని చెప్పారు.విజ్ఞులైన తెలంగాణ ప్రజలు అవినీతి అక్రమాలకు పాల్పడిన కల్వకుంట కుటుంబానికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

# అందుబాటులో ఉండే ఎమ్మెల్యే బాలు నాయక్



నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నేనావత్ లోచన్ సింగ్ అన్నారు. మంగళవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బాలు నాయక్ కు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే 5 సంవత్సర కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు అన్నారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పై తీవ్ర వ్యతిరేకత ఉన్నందువల్లే 30 వేలకు పైగా మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు. కాంగ్రెస్ నుండి గెలుపొందిన సీనియర్ గిరిజన నాయకుడు బాలు నాయక్ కావడం వల్ల డిప్యూటీ సీఎం, లేదా మంత్రి పదవి ఇస్తారని ఆశతో ఈ ప్రాంత గిరిజనులు ఎదురుచూస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ ఎవరిని విమర్శించదని, ప్రజల సమస్యలు, అభివృద్ధి ,సంక్షేమం తో పని చేసుకుంటూ పోతామన్నారు. 20 వేల మెజార్టీతో బాలు నాయక్ గెలుస్తాడని తామంతా భావించామని, కానీ మా అంచనాలను మించి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు అన్నారు .ఈ ప్రాంత ఎమ్మెల్యేగా 10 సంవత్సరాలు పని చేసిన రవీంద్ర కుమార్ ఏనాడు శ్రీశైలం సొరంగ మార్గం గురించి అసెంబ్లీ మాట్లాడలేదన్నారు. తాను ఎటువంటి పదవులు ఆశించడం లేదని ,పార్టీ, ఈ ప్రాంత అభివృద్ధి కోసమే పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ వర్త్య బిక్కునాయక్, రమావత్ రవి, కొర్ర ఉమేష్ చంద్ర, కామేపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ రెడ్డి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జనగామ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి సోమవారం గుండె పోటు తో మరణించారు. ఆయన మృతికి నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## 'రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలి'

నవతెలంగాణ-చండూరు



కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపొందిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కస్తాల గ్రామ కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో చండూరు కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ కట్ట భిక్షం శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పదవి వస్తే నియోజకవర్గం అంతా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తాల ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సైదులు ప్రేమలత, మమతా సాగర్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## యాసంగి పంటల సాగుపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



యాసంగిలో పంటల సాగు ప్రణాళిక ప్రకారం రైతులకు ఎరువులు,పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు అందు బాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో యాసంగి లో పంటల సాగు ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. యాసంగి లో జిల్లాలో 4,80,000 ఎకరాల్లో సాగు అంచనా వేసినట్లు వ్యవసాయ అధికారులు కలెక్టర్ కు వివరించారు. యాసంగి పంటల సాగు ప్రణాళిక ననుసరించి రైతులకు కావలసిన రైతులకు నాణ్యమైన విత్తనాలు అంద చేయాలని అన్నారు.ఎరువుల డీలర్, సొసైటీ లు తనిఖీ చేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందేలా వ్యవ సాయ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్ష ఎకరాల్లో వరి నారు వేసినట్లు, 4వేల ఎకరాలు వరి సాగు, 4 వేల ఎకరాలు వేరు శనగ సాగు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రణాళిక ప్రకారం 71 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా 24వేల యూరియా స్టాక్ నిల్వలు అందుబాటులో ఉండగా, 7వేల మెట్రిక్ టన్నులు మండలంలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు సన్న, దొడ్డు రకం యూరియా ఒకే విధంగా పని చేస్తాయని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు. ఉద్యాన అధికారులు లక్ష్యం మేరకు ఆయిల్ ఫాం సాగు కు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ లు పూర్తి చేసి రైతులకు త్వరగా చెల్లింపు లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్, ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డియం నాగేశ్వర రావు, డిసిఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-చండూరు



రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకుఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం చండూరు మండల కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను తొలి సంతకం తోనే అమలు చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలోఎన్నికల ముందు ఇచ్చిన హామీలనుఅమలు చేయకపోవడం వలనప్రజలు బిఆర్ఎస్ ను ఇంటికి సాగనంపడం జరిగిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని అన్నారు. మునుగోడు ప్రాంత సమస్యలపై పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సురక్షితమైన పనులను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కె.నరసింహ, కంచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాల్లో సూర్యాపేట కళాకారులకు ఆహ్వానం



నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఈనెల 16 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో తాడేపల్లిగూడెం శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించు ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు సూర్యాపేట జిల్లా కళాకారులు గ్రామీణ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, మచ్చసరితలకు ఆహ్వానం లభించింది. ఏకధాటిగా 24 గంటలు కళాప్రదర్శనలు చేసి ప్రపంచరికార్డు సాధించే ందుకుగాను శ్రీ శ్రీ కళావేదిక నిర్వహించి ఉత్సవాలకు సూర్యాపేట కళాకారులకు స్థానం కల్పించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నట్లు బుర్రి వెంకటేశ్వర్లు మత్సరతలు తెలిపారు. ఆత్మకూర్ఎస్‌కు చెందిన బుర్రివెంకటేశ్వర్లు గ్రామీణఘంటసాలగా కొంతకాలంగా గంటసాల గాత్రాలను పాడుతూ ఎన్నో ప్రోత్సాహకాలు పొందారు.మచ్చ సరిత నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామానికి చెందిన గాయకురాలు జానపదాలు సాహిత్య కళాపాటలను పాడుతూ మంచి పేరు తెచ్చుకున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



తుఫాను ప్రభావంతో సూర్యాపేట జిల్లా ఆరెంజ్ అలర్ట్‌లో ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ సూచించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే తప్ప బయటకి రావొద్దని సూచించారు. పాత, శిధిలావస్థకు చేరిన ఇళ్లలో, గుడిసెలలో నివాసం ఉంటున్న ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత మిద్దెలు, గోడల పక్కన ఎవరు నిల్చోకూడదని, తడిసిన స్తంభాలను విద్యుత్ మీటర్లను ముట్టు కోవద్దన్నారు.స్విచ్ బోర్డులను తాకొద్దని తెలిపారు. మత్స్యకారులు చేపలు వేటకు వెళ్లొద్దని, ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే 100కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

# ఉత్తమ్‌కు డిప్యూటీ సీఎం పదవి దక్కేనా?

- రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఇదే చర్చ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



సీఎం రేస్‌లో ఉన్న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, మాజీ టీపీసీసీ అధ్యక్షుడు నలమాద ఉత్తమకుమార్‌రెడ్డికి డిప్యూటీ సీఎంగానైనా అవకాశం దక్కుతుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ విధేయుడిగా, సీనియర్ నాయకునిగా సుదీర్ఘ కాలం పార్టీలో ఉంటూ బలోపేతానికి కృషి చేశారు. అంతేగాకుండా టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్న సమయంలోనూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా బీఆర్ఎస్ చేసిన అవినీతి కుంభ కోణాలపై ధ్వజమెత్తడడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు తెలియజేశారు.ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడంతో ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బట్టివిక్రమార్క సీఎంరేసులో ఉన్నారు.సీఎం పదవి కాకపోయినప్పటికీ డిప్యూటీ సీఎం పదవి వస్తుందని ఈ ప్రాంత ప్రజలంతా అనుకుంటున్నారు. ఐదు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా ఎన్నికై ఆరోసారి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఢిల్లీ అధిష్టానంతో కూడా మంచి సంబంధం కలిగి ఉన్నారు.సోనియాగాంధీ కుటుంబానికి విధేయుడు, ఇన్ని అర్హతలు ఉన్న ఉత్తమ్ సీఎం పదవికి పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వద్ద అభిప్రాయాలు తీసుకున్న ఏఐసీఈ పరిశీలకులు మాణిక్‌రావుఠాక్రే, డీకే శివకుమార్‌కు ఇతర కాంగ్రెస్ జాతీయ నాయకులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో సీఎం పోటీల్లో తాను కూడా ఉంటున్న విషయాన్ని, తన అభిప్రాయాన్ని తెలియజేసినట్టుగా తెలిసింది. ఏదిఏమైనప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సినది ముఖ్యంగా మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకు అధిష్టానం నడుచుకుంటుందని తెలియవచ్చింది.సీఎం పదవి ఇవ్వడం కుదరకపోతే డిప్యూటీ సీఎం పదవి, తాను కోరుకున్న పోర్టుపోలియోలను ఇవ్వాలని ప్రపోజల్‌ను ఆయన అధిష్టానం ముందుపెట్టనున్నారని తెలిసింది. అదేవిధంగా కోదాడ ఎమ్మెల్యే,తన సతీమణి పద్మావతికి కూడా మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరినట్టు సమాచారం.చివరికి అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారనేది ఏకాభిప్రాయంతో ఉండడంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.తిరిగి మంత్రివర్గం ఏర్పాటులో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ నాయకులు సీనియార్టీని,సామాజిక వర్గాల కూర్పును పరిగణలోకి తీసుకొని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉంటుందని తెలిసింది. ఏకాభిప్రాయంతో ఉండడంతో పాటు అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అధిష్టానం తెలియజేసినట్టు తెలిసింది.

# పందిరి అనూష మృతి బాధాకరం

- స్మారకార్థం బస్సుషెల్టర్ ప్రారంభం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



సీపీఐ(ఎం), ప్రజలకు సేవ చేసిన పందిరి సత్యనారాయణరెడ్డి కుటుంబం నుండి పందిరి అనూష కుటుంబం మనకు దూరం కావడం బాధాకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.మంగళవారం కుపిరెడ్డిగూడెంలో పందిరి అనూష స్మారకార్థం ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌ను ఆమె పారంభించి మాట్లాడారు. పార్టీకి ఎలావేళలా అండగా ఉన్న కుటుంబం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదిగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు,చెరుకు ఏకలక్ష్మీ, త్రీటౌన్ కార్యదర్శి శేఖర్, ఐద్వా కార్యదర్శి ఎం.సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, ఎలుగూరిగోవింద్, వీరబోయినరవి, పులుసుసత్యం, చిట్లకియాదగిరి, బొల్లా నాగేందర్‌రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, మందడిరాంరెడ్డి, గుర్రంవెంకట్‌రెడ్డి, దుబ్బాకవెంకట్‌రెడ్డి, బైరెడ్డి బీమ్‌రెడ్డి తదితరులు పాల్గున్నారు.

# సూర్యాపేట జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



తుఫాను ప్రభావంతో సూర్యాపేట జిల్లా ఆరంజ్ అలర్ట్‌లో ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట డీఎస్పీ నాగ భూషణం సూచించారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జాలర్లు చేపలవేటకు వెళ్ళవద్దని, కరెంట్‌స్తంభాలకు వైర్లకు దూరంగా ఉండాలన్నారు.గ్రామాలలో పురాతనమైన శిథిలమైన భవనాలను ఐడెంటిఫై చేసి అందులో వారిని పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా రెవెన్యూ పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ సిబ్బంది అంతా అందుబాటులో ఉండి తగిన విధంగా స్పంది స్తామన్నారు.



సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం

**చింతలపాలెం:** తుఫాను ప్రభావంతో సూర్యాపేట జిల్లా ఆరెంజ్ అలర్ట్‌లో ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సైదిరెడ్డి సూచించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే తప్ప బయటకి రావొద్దని సూచించారు.పాత, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో, గుడిసెలలో నివాసం ఉంటున్న ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత మిద్దెలు, గోడల పక్కన ఎవరు నిల్చోకూడదని, తడిసిన స్తంభాలను విద్యుత్ మీటర్లను ముట్టుకోవద్దన్నారు.స్విచ్ బోర్డులను తాకొద్దని తెలిపారు.మత్స్యకారులు చేపలు వేటకు వెళ్లొద్దని, ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే 100కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

# డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- రైతులకు టార్పాలిన్స్ అందజేయాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



వర్షాల వల్ల వ్యాధులు ప్రభులే ప్రమాదం ఉన్నందున అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. మంగళవారం వెబ్ఎక్స్ ద్వారా సంబంధిత అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో టంటం వేసి ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా తెలపాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, డీఎంఓ జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇరిగేషన్ ఇంజనీర్లు వర్షాలను అంచనా వేసి ట్యాంకులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు నీటినిల్వలు లేకుండా చూడాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లవద్దని పేర్కొన్నారు.నర్సరీలు, సంపదవనాలు పరిశీలించాలన్నారు. ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# సరళమైన భాషలో విద్యాబోధన జరగాలి



నవతెలంగాణ-పాలకవీడు

సరళమైన భాషలో విద్యాబోధన జరిగితేనే ప్రాథమికస్థాయిలో విద్యార్థులకు అర్థమవుతుందని పేర్కొన్నారు.ఎంఈఓ శత్రునాయక్, ప్రాథమిక ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని జాన్‌పాడు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులను అనుసరించి, పాఠ్యాంశాల బోధన జరగాలన్నారు.ప్రోగ్రాంనోడల్ ఆఫీసర్ శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో మెళకువలు పాటించి లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఉపేందర్, రిసోర్స్‌పర్సన్స్ యూసఫ్, ధర్మరాజు, సహ ఉపాధ్యాయులు కనకారావు, విజిత, రేష్మాభేగం, సంధ్యారాణి, సాంబయ్య, వెంకటేశ్వర్లు, పూల తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ప్రతిభ చూపిన కోదాడ చిన్నారులు

నవతెలంగాణ-కోదాడరూరల్




పట్టణపరిధిలోని తేజ విద్యాలయ విద్యార్థులు ఢిల్లీలో నిర్వహించిన బ్యాటిల్ ఆఫ్ మైండ్స్ క్విజ్ పోటీలలో ఆరవ స్థానం సాధించి తమ సత్తా చాటారు అని పాఠశాల ఛైర్మెన్ సోమిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారతీయ సైనికదళం 25 ఏండ్ల కార్గిల్ విజయోత్సవాల దృష్ట్యా జాతీయ స్థాయిలో పాఠశాల విద్యార్థులకు బ్యాటిల్ ఆఫ్ మైండ్స్ పేరున ఢిల్లీలోని సామ్ మనిక్ష ఆడిటోరియంలో ఆదివారం ఫైనల్ పోటీలు నిర్వహించారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుర్యాపేట జిల్లా కోదాడ తేజవిద్యాలయ (8) వ తరగతి విద్యార్థుల జట్టు సునంధు వర్ధన్‌రెడ్డి, నోముల సృజనగుప్తా, రామినేని సహన, రేఖ ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలకు సుమారు 32,441 పాఠశాలల నుంచి రెండు నెలలుగా వివిధ వడపోతల ద్వారా అత్యుత్తమ (12) జట్లను ఎంపిక చేశారు.ఫైనల్ పోటీలో తెలంగాణ కోదాడ విద్యార్థులు 6వ స్థానం సాధించారు.విజేతలకు ప్రిన్సిపాల్ రమాదేవి, క్విజ్ మెంటర్ గా వ్యవహరించిన సోమిరెడ్డిలు ఆర్మీ అధ్యక్షులు అర్జున్ పాండే చేతుల మీదగా రూ.2.9లక్షల విలువైన ఐదు శాంసంగ్ టాబ్‌లు, సర్టిఫికెట్స్‌ను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ విప్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



హృదయ సంబంధిత అనారోగ్యంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును మంగళవారం శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం అదేఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్సపొందుతున్న ఆత్మకూర్ ఎస్ మండలం నశీంపేట గ్రామానికి చెందిన గుండపునేని హనుమంతరావును పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీ వైస్‌ఛైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్,తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ కాంగ్రెస్‌కు ఆధిక్యం

- నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీ సాధించిన మందుల సామేల్
- కాంగ్రెస్ గెలుపుతో నియోజకవర్గానికి పూర్వవైభవం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాలలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ కు ప్రతి గ్రామంలో ఆదిక్యం లభించింది.మండలాల వారీగా కాంగ్రెస్,బీఆర్ఎస్‌లఅభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు మరియు మెజార్టీ. మోత్కూర్ మండలంలో మొత్తం 26953 ఓట్లకు గాను 22881 పోలవగా, కాంగ్రెస్‌కు 13,319 ఓట్లు రాగా,బిఆర్ఎస్కు7,750 ,మెజార్టీ 5569. అడ్డగూడూరు మండలంలో మొత్తం 22631 ఓట్లకు గాను 20,036 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్‌కు 12,153 ఓట్లు రాగా,బీఆర్ఎస్‌కు 6,490, మెజార్టీ 5663 వచ్చింది. శాలిగౌరారం మండలంలో మొత్తం 39,386 ఓట్లకు గాను 34,240 ఓట్లు పోలవగా కాంగ్రెస్‌కు 19,495 ఓట్లు రాగా,బీఆర్ఎస్ కు 12,409, మెజార్టీ 7,086. వచ్చింది.అర్వపల్లి మండలంలో మొత్తం 23,826 ఓట్లకు గాను,21,453 ఓట్లు పోలవగా కాంగ్రెస్‌కు12,208 ఓట్లు రాగా,బీఆర్ఎస్ కు 7958, మెజార్టీ 4,250 వచ్చింది.నూతనకల్ మండలంలో మొత్తం 28,135 ఓట్లకు గాను 24,682 ఓట్లు పోలవగా కాంగ్రెస్ పార్టీకి 14,026 ఓట్లు రాగా,బీఆర్ఎస్‌కు 8,830, మెజార్టీ 5,196వచ్చింది. మద్దిరాల మండలంలో మొత్తం 24,665 ఓట్లకు గాను,21,582 ఓట్లు పోలవగా, కాంగ్రెస్ పార్టీకి 11,602 ఓట్లు రాగా,బీఆర్ఎస్ కు 8,069, మెజార్టీ 3,533 వచ్చింది.తుంగతుర్తి మండలంలో మొత్తం 33,397 ఓట్లకు గాను,29,211 ఓట్లు పోలవగా, కాంగ్రెస్‌కు 17,157 ఓట్లు రాగా,బీఆర్ఎస్‌కు 9,551, మెజార్టీ 7,605 వచ్చింది.నాగారం మండలంలో మొత్తం 23,691 ఓట్లకు గాను20,630 ఓట్లు పోలవగా, కాంగ్రెస్ పార్టీకి 12,416,బీఆర్ఎస్‌కు 6,617, మెజార్టీ 5,799 లభించింది. తిరుమలగిరి మండలంలో మొత్తం 32,333 ఓట్లకు గాను,28,781 ఓట్లు పోలవగా, కాంగ్రెస్‌కు 15,936 ఓట్లు రాగా,బీఆర్ఎస్‌కు10,384, మెజార్టీ 5,552 లభించింది. నియోజకవర్గ వ్యాప్తంగా 1741 పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా 67 ఓట్లు చెల్ల లేదు, చెల్లిన ఓట్లు 1674, వీటిలో మందుల సామెల్ కు 1224, గాదరి కిషోర్ కుమార్ కు 383, కడియం రామచంద్రయ్యకు 35, కిరణ్ కు 10 లభించాయి.మొత్తం మీద నియోజకవర్గంలోని ఓట్లు 2,55,017 కాగా పోలైన ఓట్లు 2,23,496. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చిన ఓట్లు 1,29,535,బీఆర్ఎస్ అభ్యర్థికి వచ్చిన ఓట్లు 78,441, కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు వచ్చిన మెజార్టీ 51,094 లభించింది.

## స్వామివారి ఆశీస్సులతోనే కుంభం గెలిచారు

- కుంభం గెలుపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది
- సింగిల్ విండో మాజీ వైస్ ఛైర్మెన్ ఎల్లంల జంగయ్య యాదవ్

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో భువనగిరి ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలిచారని, కుంభం గెలుపుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి అవుతుందని భువనగిరి సింగిల్ విండో మాజీ వైస్ ఛైర్మెన్ ఎల్లంల జంగయ్య యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆలయ నిర్మాణదాత మొసలి ఉదయ్ కుమార్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా వారితో కలిసి మాట్లాడారు. గుడి అభివృద్ధికి కొందరు నాయకులు ఆటంకం పరచాలని, భగవంతుడు ఆటంకాలను తొలగించి నేడు భక్తులకు స్వేచ్ఛగా దర్శనం కలిగేలా చేశారని అన్నారు. నమాత్ పెల్లి గ్రామ అభివృద్ధి తో పాటు పూర్ణగిరి దేవాలయాన్ని అభివృద్ధి చేద్దామని అందుకు నమాత్ పెల్లి గ్రామస్తులు భక్తులందరూ సహకరించాలని కోరారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ కోరారు.చౌటుప్పల్ మండలంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించి చరిత్ర చరిత్రత్మక తీర్పునిచ్చారని అన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలోనే ఎవరికి ఆపద వచ్చిన ఆదుకునే మంచి నాయకుడని అన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో ప్రముఖ పాత్ర పోషించిన రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలో తీసుకోవాలని బోయ దేవేందర్ అన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రి పదవి ఇచ్చి మునుగోడు నియోజక వర్గ అభివృద్ధికై దోహదపడాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

మండలంలోని కూరేళ్ల గ్రామానికి చెందిన మేకల లలిత అనారోగ్యంతో మృతి చెందారు, మృతురాలు కుటుంబాన్ని మంగళవారం గ్రామసర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి నాయకులు గడ్డం అశోక్, నిమ్మనగోటి గణేష్,కొత్తజు యశ్వంత్,తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ -బొమ్మలరామరం

బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని జిల్లా నాయకులు మాజీ జెడ్పీటీసీ బీర్ల రాజేశ్వర్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం చరిత్రలోనే లేనివిధంగా 49 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారని ఆయన అన్నారు. పేదవారికి ప్రజలకు సేవ చేయాలని గుణం ఉన్న వ్యక్తికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తే ప్రజలకు సేవ చేసే అవకాశం ఇంకొంచెం మెరుగుపడుతుందని ఆయన అన్నారు.



# ఇండ్లలోకి చేరుతున్న లక్కపురుగులు




● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో లక్క, కొక్కుపురుగులతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చందుపట్ల బ్యాంకు పరిధిలో గోదాములో శివ రైస్ మిల్ కు సంబంధించిన ధాన్యం బస్తాలను గోదాములో డంప్ చేశారు. వీరవెల్లి గ్రామంలో గోదాం జనావాసాల మధ్యలో ఉండడంతో గోదాంలో ఉన్న ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్ యజమానులు తరలించకపోవడంతో లక్క, కోక్క పురుగులు వ్యాప్తి చెందాయి. పురుగులు పరిసర ప్రాంతంలోని ప్రజల ఇండ్లలోనికి చేరడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. పురుగులతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయాన్ని సొసైటీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే గోదాం లో ఉన్న రైస్ మిల్లులకు తరలించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలికంగా పురుగుల నివారణకు మందులను పిచికారి చేయాలని కోరారు.

### తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం- సోకం రాజశేఖర్



రైతులకు సంబంధించి విత్తనాలు ఎరువులను సకాలంలో అందజేయడానికి గోదాంలో రైస్ మిల్ యజమాని ధాన్యం ను నిల్వ చేయడం సరికాదు.ఆ ధాన్యాన్ని సకాలంలో మిల్లుకు తరలించకపోవడంతో లక్క, కొక్కుపురులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, సొసైటీ అధికారులు తక్షణమే స్పందించి పురుగుల బెడద నుండి ప్రజలను రక్షించాలి.




## పంట మార్పిడితో అధిక దిగుబడులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రైతులు పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మృతిక ప్రధాన శాస్త్రవేత్తలు సుకృత్ కుమార్, శంకరయ్య అన్నారు. ఆలేరు మండలంలోని శారాజిపేట రైతువేదికలో ప్రపంచ మృత్తికాదినోత్సవంను పురస్కరించుకొని రైతులకు భూసార పరిరక్షణ పై అవగాహన కల్పించి, నేల సారం తగ్గడానికి గల కారణాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పద్ధతి పాటిస్తూ, పంట వేసే ముందు పశువుల పేడ,గొర్ల ఎరువులు, పచ్చి రొట్ట పంట , పచ్చిరొట్ట ఆకుల ఎరువులు వాడలని సూచించారు. ఎరువులను ఒకేసారి కాకుండా దఫదఫాలుగా వాడాలని తెలియజేశారు. ఏడీఏ, వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని పేర్కొన్నారు .సేంద్రియ ఎరువుల వాడకంను క్రమక్రమంగా పెంచుతూ రసాయన ఎరువల వాడకాన్ని తగ్గించుకోవాలని కోరారు.భూసార పరీక్షా ఫలితాల కార్డులను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శారాజిపేట గ్రామ సర్పంచ్, బండ పద్మపర్వతాలు, మండల వ్యవసాయ అధికారి దీప్తి, ఏఈఓలు నాగార్జున,పవన్ కళ్యాణ్, శివకుమార్, రైతులు హమీద్ బాబు, కిష్టయ్య, రామనర్సయ్య, సిహెచ్.రామనర్సయ్య, కుమార్, నిర్మల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు సత్యపాల్ మృతి



నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

మండలంలో సీనియర్ రిపోర్టర్ గా, మన తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ గవనిచేస్తూ,మండలప్రెస్ క్లబ్అధ్యక్షులుగా ఉన్న మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన పెండెం సత్యపాల్(56)మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. కొరటికల్ గ్రామపంచాయతీలో 38 ఏండ్లుగా కారోబారిగా పనిచేస్తున్నారు. సీఐటీయూ అనుబంధ సంఘం గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల గౌరవాధ్యక్షులుగా పనిచేస్తూ మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలను చేపట్టడంలో ఆయన ఎంతో కృషి చేశారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ జిల్లా, మండల జర్నలిస్టులు ఎలిమినేట్ నగేష్ రేగోటి పాండురంగం, లోడి భాస్కర్, ఎలిమినేటి నరసింహ, పొన్నగని జహంగీర్, చెరుకు శ్రీను, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు నోముల స్వామి, కూరెళ్ళ కిష్టయ్య, జ్ఞానేశ్వర్, శ్రీను సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్ మండల కార్యదర్శి వేముల భిక్షం మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, వివిధపార్టీలమండలనాయకులు, గ్రామప్రజలు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించి,సంతాపం తెలిపారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం ఆలయ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణంలో పాల్గొని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ బోనాలను సమర్పించారు. హైదరాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కల్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలపకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -బొమ్మలరామరం



మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలని ఎస్సై శ్రీనివాస్ రెడ్డీ తెలిపారు.మంగళవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు

## పాదయాత్ర చేసిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కాంగ్రెస్అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే గెలుపొందిన సందర్భంగా మంగళవారం తుక్కాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు తుక్కాపురం గ్రామం నుంచి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్ట శివకుమార్, రాసాల మధు, రాసాల మణి, కంబాల మధు, మేదరి మనీరెడ్డి, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌నాయకులపై ఆరోపణలు తగవు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కాచారం గ్రామ సర్పంచ్ అరుణ అశోక్ రెడ్డి, అశోక్ రెడ్డి డబ్బులు తీసుకొని కుటుంబ లాభం కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ నాయకులపై తీవ్ర ఆరోపణలు చేయడం తగదని ఎంపీటీసీ ఎడ్ల సుగుణమ్మ రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాచారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అండతో కాచారం గ్రామ సర్పంచ్ అరుణ అశోక్ రెడ్డి గా గెలిచి డబ్బులు తీసుకొని కుటుంబ లాభం కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేయడం తగదన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు కాచారం అభివృద్ధి చేస్తానని, మట్టి గోడలను బంగారు గోడలను చేస్తానని అబద్ధపు వాగ్దానం చేశారని, కాచారానికి వారు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై దూషణలు తగదన్నారు. నిన్ను గెలిపించిన కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిది అని, దూషించడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలకు ప్రజాఉద్యమాలు చేయాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ఎన్నికలలో ఇచ్చిన హామీలు,ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే,అందుకు తగిన విధంగా బలమైన ప్రజా ఉద్యమాలు తప్పని సరిగా నిర్మించాల్సిందేనని సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్,డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. మంగళవారం రాజా పేట మండలం రఘునాథ పురం గ్రామంలో రైతాంగ,భూస్వామ్య వ్యతిరేక పోరాట అమర వీరుడు కటకం అంజన్న 43 వర్ధంతి, ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ బొమ్మనబోయిన అనసూర్య సంతాప సభలను నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కటకం అంజన్న,భువనగిర పాత తాలూకాలో ముఖ్యంగా,ఆలేరు ప్రాంతంలో కాంగ్రెస్(ఐ)భూస్వామ్య దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా,రైతు.కూలీలను కూడగట్టి, దున్నే వారికే భూమి కోసం,కూలీ రేట్లు, జీతగాళ్ళ వేతనాల పెంపు తదితర అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం,భూస్వామ్య వ్యవస్థ అంతం కోసం పెద్ద ఎత్తున పోరాడిన కమ్యూనిస్టు విప్లవ కారుడు లని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా నాయకులు చిర బోయిన రాజయ్య, పద్మ సుదర్శన్, పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సీత, ప్రజా సంఘాల నాయకులు కొంగర సాయిరాం,గడ్డం యాదగిరి, బత్తెం మధు, ఇంజ శ్రీనివాస్,పాకాల నరేష్,మహిళా సంఘం జిల్లా నాయకులు కొంగర ప్రమీల, గడ్డం పద్మ,డివిజన్ నాయకులు తమ్మిడి అంజయ్య,శ్యామల రామకృష్ణ,వంగాల నర్సింహారెడ్డి,ఏనుగుల ఎల్లయ్య, పుండరీకం,ఉడుత రాజు, ఇంజపురి రాజు పాల్గొన్నారు.

**రాజాపేట :** భూమి భుక్తి దేశ విముక్తి కోసం, దున్నేవానికి భూమి దక్కాలని పీడత ప్రజల కోసం పోరాడి అమరత్వం పొందిన కామ్రేడ్ కటకం అంజన్న త్యాగం వెలకట్టలేనిదని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐ కెఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవెయ్య అన్నారు.రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో మంగళవారం భూ పోరాట యోధుడు కటకం అంజన్న 43వ వర్ధంతి సందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, టంగుటూరి సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, రఘునాథపురం న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఎర్ర మల్లేష్, నాయకులు బరిగే రాములు, ఉచ్చంతల మల్లేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తుంపర్ల వర్షం

నవతెలంగాణ - భువనగిరి

మిగ్జామ్ తుఫాన్ కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు మండలాల్లో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తూ తుంపర్ల వర్షం కురిసింది. సోమవారం, మంగళవారం రెండు రోజులుగా కురుస్తున్నది.. దీంతో ప్రజలు చాలామంది ఇంటి నుండి బయటకి పనులు ఉంటే తప్ప రాలేదు.

**వర్షపాతం**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సంస్థాన్ నారాయణపూర్‌లో 4.8 మిల్లీమీటర్ల వర్షాపాతం అత్యధికంగా నమోదు అయ్యింది. తుర్కపల్లిలో 2.4, రాజాపేట 1.8, ఆలేరులో 1.4, యాదగిరిగుట్ట ఒకటి పాయింట్ 0.8, భువనగిరి 1.0, బొమ్మలరామారం 0.8,బీబీనగర్ 0.6, పోచంపల్లి 3.2 చౌటుప్పల్ ఒకటి , నారాయణపూర్ 4.8 రామన్నపేట 3.4, వలిగొండ 1.0, ఆత్మకూరు 0.6, మోత్కూరు ఒకటి, అడ్డగూడూరు 1, గుండాల 3.4 మీ. మీ వర్షపాతం నమోదయింది

**అలస్యంగా వేసిన పంటకు నష్టం.**

జిల్లాలో ఆలస్యంగా వచ్చిన వరి ధాన్యం పంటకు నష్టం చేకూరింది. జిల్లాలో భువనగిరి రామన్నపేట, ఆలేరు మండలాలలో పలు చోట్ల ధాన్యం కుప్పలు తడిసి పొయ్యాయి. వరి కోత మిషన్లు దిగబడ్డాయి.

## బాలల సైన్స్ కాంగ్రెస్ జాతీయ స్థాయి పోటీకి జిల్లా విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్



31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ( ఎన్సిఎస్సి )లో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో జిల్లాలోని తుర్కపల్లి మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముల్కలపల్లి పాఠశాల విద్యార్థిని భూక్య సలోని, గైడ్ టీచర్ పి కళ్యాణి సమక్షంలో రూపొందించిన "వాడిపడేసిన సిగరెట్ పీకతో కాలుష్యం పీక నొక్కుదాం' అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రెటరీ మారుపాక నగేష్ విద్యాశాఖ జేడీ మదన్మోహన్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఎంపికైనందుకు జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే , జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి వీరారెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ అభినందించారు.

## పాదయాత్ర బృందానికి ఘనస్వాగతం

నవతెలంగాణ -బీబీనగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డి తయుడు అభిశేక్ రెడ్డి ఇబ్రహీంపట్నం నుండి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న పాదయాత్ర బృందానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు బీబీనగర్ ఎంపీటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తండ్రి గెలుపు కోసం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామికి మోక్కుకున్న మొక్కును చెల్లించుకుంటున్న మల్ రెడ్డి అభిశేక్ రెడ్డి తన అనుచర బృందం తో సుమారు వంద మందితో కలిసి సుమారు 90 కిలోమీటర్లు యాదాద్రి వరకు పాదయాత్ర చేపట్టడం శుభపరిమాణమన్నారు. సందర్భంగా బృందం సభ్యులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, సోమ ముత్యాలు, కాసుల అంజనేయులు గౌడ్, పంజాల లాలయ్య గౌడ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## కైలాసపురంలో కార్తీక ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో మంగళవారం, ఆలేరు సమీప ప్రాంతం కాచారం కైలాసపురం లోని శ్రీ వాసవి బసవలింగేశ్వర రేణుకా మాత దేవాలయంలో కార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణం మహోత్సవ ప్రసాదం పంపిణీ చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదం సిద్దిపేట వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త గౌరిశెట్టి (కాశి యాత్ర) ఆంజనేయులు గుప్త సతీమణి కీర్తిశేషులు భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ తెలుగు న్యూస్ చానల్ సీఎండీ సామా శ్రీధర్ దంపతులు , మార్కండేయ భక్తుడు ఆలేరు వాస్తవ్యులు శ్యామల కిష్టయ్య, గౌరిశెట్టి శ్రీనివాస్ శ్రీవిద్య దంపతులు, నల్లగొండ జిల్లా చిత్తలూరు వాస్తవ్యులు మార్కండేయ భక్తులు తల్లి కుమారులు అరుణ తేజ తదితరులు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్యకు మినిస్టర్ పదవి ఇవ్వాలి

జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్

నవతెలంగాణ-బొమ్మలరామరం

బీర్ల ఐలయ్యకు మినిస్టర్ పదవి ఇవ్వాలని జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు.మండలంలోని మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....ఆలేర్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో బీసీ నాయకుడు బీర్ల ఐలయ్య గెలుపొందిన సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి మినిస్టర్ పదవి ఇవ్వాలని కోరారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను 10 ఏళ్ల తర్వాత గుర్తించిన ప్రజలకు ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలిపారు.ఐలయ్య పార్టీకి అహర్నిశల కష్టపడి పనిచేశాడని,రాష్ట్ర ప్రజలు తెలంగాణ ఇచ్చిన పార్టీకి అధికారం కట్టబెట్టడం ఎంతో సంతోషమన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ నాయకుడిని గుర్తించి మినిస్టర్ పదవి ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాల్ నర్సయ్య వర్ధంతి

నవతెలంగాణ -వలిగొండరూరల్



మండలంలోని నెమిల కాల్వకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు వంగాల బాల్ నర్సయ్య 13 వ వర్ధంతి సందర్భంగా గ్రామ స్టేజి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వంగాల ఈశ్వరయ్య, వంగాల వాసుదేవ్ , వంగాల వెంకన్న,పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,గూడూరు శివశా%శీ%త్ రెడ్డి,పబ్బు ఉపేందర్ బోస్,కాసుల కృష్ణ, మద్దెల మంజుల, వంగాల రోహిత్, బిక్షపతి, మల్లేశం, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## బైకు ర్యాలీ

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజయోత్సవ సందర్భంగా పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లి ,టీచర్స్ కాలనీవాసులు బాణాసంచా కాలుస్తూ మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు కేసీఆర్ నియంత పాలన తిరస్కరించారని తెలిపారు. భువనగిరి పట్టణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ. కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, నరేష్, మధు, బిక్షపతి, అజయ్, మహేందర్, విష్ణు, అరుణ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

తెలంగాణ నూతన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కేసి వేణుగోపాల్ రేవంత్ రెడ్డి పేరును ఖరారు చేసిన వెంటనే వారు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం



అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో కష్టపడి అన్ని స్థానాలు కైవసం చేసుకున్నందుకు శంకర్ నాయక్ తోపాటు నాయకులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులునూకల వేణుగోపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, శంకర్ రెడ్డి వున్నారు.

## ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఖండించి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి రఘు అన్నారు.మంగళవారం పట్టణంలోని కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ ఎల్ఐసీ కార్యాలయంలో కోదాడ, సూర్యాపేట పరిధిలోని ఎల్ఐసీ సంస్థ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా కార్పొరేటర్ సంస్థలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలనుప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ నాయకులు అనురాధ, సామ్యూల్, బాలస్వామి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్. భానుకుమార్, యూనియన్ నాయకులు విజయశంకర్, రామకృష్ణ, సువర్ణ రాణి, కన్నయ్య, రామయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాను వణికించిన మిచౌంగ్ తుఫాన్

- ఉధృతంగా వీస్తున్న శీతలగాలులు
- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- బయటకి రాని ప్రజలు
- జిల్లాలో 397.6 వర్షపాతం నమోదు

**నవతెలంగాణ-సూర్యాపేట**

మిచౌంగ్ తుఫాను ప్రభావంతో జిల్లాలో ఉధృతంగా శీతల గాలులు వీస్తున్నాయి.ఒకేసారి మంగళవారం చలిగాలులతో జిల్లా చలితో గజగజ వణికిపోయింది. చలిపంజా విసరడంతో ప్రకృతికి మంచు దుప్పటి కప్పేసినట్లైంది.ప్రజలు గజగజ వణికిపోయారు. ఇదిగాక ఉదయం నుండి రాత్రి వరకు సన్నపాటి చిరుజల్లులు కురుస్తూనే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.అదేవిధంగా రికార్డు స్థాయిలో కనీస ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జనాలు చలిని తట్టుకోలేకపోయారు. ప్రధానంగా శీతాకాలం ప్రారంభమైన తర్వాత ఈ స్థాయిలో చలి పెరగడం ఇదే తొలిసారి. చలితీవ్రత తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఇంట్లో నుండి బయటికి రావడానికి జంకారు. అదేవిధంగా పిల్లలను స్కూళ్లకు పంపకుండా ఇంటి వద్దనే ఉంచుకున్నారు.రోడ్డుపై పొగమంచు కప్పి వేయడంతో పాటు చిరుగాలులు, చిరుజల్లులు పడుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా స్వెటర్లు చేతికి గ్లౌజులు ముఖానికి మాస్క్ లు ధరించిన ప్రజలు రాత్రి వరకు వాటితోనే గడిపారు.అత్యవసర పనులపై బయటికి వచ్చిన వారు స్వెట్టర్లు ధరించారు. ఈ క్రమంలో జిల్లాలో వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి... ప్రధానంగా మఠంపల్లి మండలం లో 21. 8 మిల్లీమీటర్ల వర్షం పడగా అత్యల్పంగా అనంతగిరిలో 2.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మొత్తంగా జిల్లాలో పరిశీలిస్తే.... తిరుమలగిరి మండలంలో 11.5 తుంగతుర్తిలో 11.5 నూతనకల్లు 15.3 సూర్యాపేటలో 3.5 మోతే మండలం మామ్మిళ్లగూడెం లో 15.3,ఉర్లుగొండ లో 14.5, చివ్వెంలలో 3.5 పెన్ పహాడ్ లో 5.0 మునగాలలో 20.8 నడిగూడెంలో 15.0 కోదాడలో 7.8, చిలుకూరులో 15.8 గరిడేపల్లిలో 15.0 నేరేడుచర్లలో 15.8 మఠంపల్లి లో 16.0 మేళ్లచెర్వులో 17.5,పాలకీడులో



19.3,హుజూర్‌నగర్‌లో 20.3, చింతలపాలెంలో 18.8,నూతనకల్‌లో 15.3,ఆత్మకూరుయస్‌లో 12.8,తుంగతుర్తిలో 11.5,పెన్‌పహాడ్‌లో 11.0,మద్దిరాలలో 7.8,జాజిరెడ్డిగూడెంలో 10.8,నాగారంలో 11.3 లలో వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా 397.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.ఇది గాక స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డుకు భారీగా దాన్యం రావడంతో రైతులు వాటిపై పట్టాలు కప్పుకొని జాగ్రత్త వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్,ఎస్పీ రాహుల్‌హెగ్డే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కలెక్టరేట్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు.మొత్తానికి తుఫాన్ జిల్లాను వణికించడంతో పాటు రైతులు అవస్థలు పడగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**నవతెలంగాణ-మోతె**

రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లావ్యాప్తంగా రైతులు భారీగా వరి పంటను నష్టపోయే పరిస్థితి ఉందని, ప్రభుత్వం వెంటనే రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులుమంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వరి, పత్తి పంటలు భారీగా తుఫాన్ వల్ల దెబ్బతిని ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు రైతుల్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో రావడానికి మెజార్టీ ఎమ్మెల్యేలతో గెలిచారు కానీ ముఖ్యమంత్రి పదవి కోసం ఢిల్లీ నుంచి గల్లీ దాకా పరుగులు తీస్తున్నారని,సందట్లో సడేమియా లాగా తుఫాను రైతుల్ని దెబ్బతీసిందని కొత్త ప్రభుత్వం వెంటనే రైతుల్నిఆదుకోవడానికి ప్రభుత్వంఏర్పాటుకావాలన్నారు. నష్ట పోయిన రైతులకి కనీసం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలపడంతో వరి,పత్తి సాగుచేసిన రైతులు తలలు పట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో రైతులు అదునుగా వరి నాట్లు వేయటంతో పాటు ఎక్కువగా ఎక్కువ మొత్తం పత్తి పంట సాగు చేశారని పేర్కొన్నారు.వరి పొట్ట దశలో పత్తి చేలు పూత,కాయ కాస్తున్న సమయంలో వర్షాలు కురవటం వల్ల రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల్ని వెంటాడుతున్న తుఫాన్ జిల్లాలోరైతులను ఈ ఏడాది తుఫాను ప్రభావంతో వర్షం కురవడంతో వరిపంట చాలా చోట్లనేలపాలైందన్నారు.రైతులను ఆదుకోవాలి, అందుకోసం ప్రభుత్వం, అధికారులు వరిధాన్యాన్ని మార్కెట్ గెడ్డింగ్‌లలో దాన్యం భద్రపరిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులకు సంబంధించిన అవసరాలని అధికారులు వెంటనే చేపట్టాలని లేకపోతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయి అప్పుల పాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు.రైతులు అనేక రకాలుగా అగాంతానికి గురి అయ్యే అవకాశం ఉందన్నారు. వరి, పత్తి చేను ఎంత నష్టం వాటిలిందో అధికారులు సర్వే నెంబర్ ఆధారంగా సర్వే చేసి ఎకరానికి రూ.50,000 చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మూడు రోజులపాటు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే


**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

తుఫాను దృష్ట్యా రానున్న మూడు రోజులు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే ఆదేశించారు.మంగళవారం ఆయన తహశీలుదార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలపై పలు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలని, పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోని వారిని అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలలో ఉంచాలని, చెరువుల వద్ద పరిస్థితులను పరిశీలిస్తుండాలని, గండ్లు పడే చోట్లను గుర్తించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కల్వర్టులు, రోడ్లపై, బ్రిడ్జిలపై నీరు ప్రవహించే చోట్ల రాకపోకలకు అనుమతించవద్దని, పోలీసుల సమన్వయంతో బ్యారికేడింగ్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో, మున్సిపాలిటీ వార్డులలో ఇండ్ల మధ్య నీరు నిలిచి పోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మూసీ పరివాహక మండలాలైన బీబీనగర్, భువనగిరి, వలిగొండ, పోచంపల్లి, రాజంపేట పరిధిలోని గ్రామాలలో క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం, నష్టం కలుగకుండా చూసుకోవాలని, అధికారులెవరూ వారి హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని, తమ తమ టీములతో 24 గంటల నిఘా ఉంచాలని ఆదేశించారు. వర్షాల కారణంగా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ శానిటేషన్ పనులను గ్రామాలలో, మున్సిపాలిటీలలో నిర్వహించాలని సూచించారు. రెవిన్యూ, పంచాయితీ, మున్సిపాలిటీ, పోలీసు, నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో ఎలాంటి నష్టం జరుగకుండా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రతి మూడు గంటలకు ఒక సారి నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్సులో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, అధికారులు పాల్గొన్నారు.

# అతివిశ్వాసమే బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి దారితీసిందా

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తనను ఏ విధంగానైనా గట్టెక్కిస్తాయని, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి.సునీత మహేందర్‌రెడ్డి అతివిశ్వాసమే ఓటమికి దారితీసిందా . అంటే అవుననే ప్రజల్లో చర్చ జరుగుతుంది.ఆలేరు అభివృద్ధి విషయంలో, పరిస్థితులు కాకతాళియంగా కావచ్చు, అండర్ పాస్ విషయం తిసుకున్నట్లయితే గత నాలుగున్నర సంవత్సరాలుగా, రైల్వే గేట్ అండర్ పాస్ నిర్లక్ష్యానికి గురైంది. ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రాంతానికి తరలించిన అపవాదు తో ప్రజల ఆగ్రహానికి గురైనట్లు కనబడుతుంది. అంతేకాకుండా గత 30 సంవత్సరాలుగా, ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి 30 పడుకలుగా ఉన్నది. 15 పడకలు గా మార్చడంతో, అఖిల పక్షాలు మండిపడ్డాయి. 100 పడకలుగా మార్చాలని ఉద్యమించారు. రాష్ట్రంలో ఇతర ఏ నియోజకవర్గంలో జరగని విధంగా,ఆలేరు నియోజక వర్గ కేంద్రంకు మంజూరు ఆయిన 100 పడకల ఆసుపత్రి కాస్త,ఇతర చోటికి తరలించినా అపవాదు ఉంది. మెడికల్ కాలేజీ ని వేరే మండలానికి తీసుకుపోవడం, ఆలేరు ప్రాంత అభివృద్ధి కొరకైన, మెడికల్ విద్యార్థుల మేలు కోసమైనా కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిప్రజలు చర్చించుకుంటున్నారు. ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతోపాటు, నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఆలేరు



పట్టణ,మండలం,గూండాల, మోత్కూరు,మోట కొండూరు,రాజా పేట, ఆత్మకూరు,ముట కొండూరు ప్రజల సౌకర్యార్థంగా ఉండేది. హైదరాబాద్, వరంగల్ నగరాలకు మధ్య సమదూరంలో జాతీయ రహదారికి సమీపంలో ఆలేరు పట్టణ ఉండడంతో మెరుగైన సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చేవి. రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతో ఆయా మండలాల అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు ఉండేదని విద్యావంతులు , రాజకీయ విశ్లేషకులు, యువకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆలేరు పరిసర ప్రాంత ప్రజలు, కార్యాలయాల తరలింపును జీర్ణించుకోలేకపోతున్నారు.ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పటి వరకు 30 పడకల ఆసుపత్రి గా ఉండేది.ఇప్పుడు 15 పడకలకే కుదించడంతో పేషెంట్లకు తీవ్ర ఇబ్బందులు కోవాల్సి వస్తుంది. ఒకే బెడ్డు పై ఇద్దరు చొప్పున చికిత్స పొందిన సందర్భాలు అనేకం ఉన్నాయి ఇది ఆలేరు కు ఆనుకుని ఉన్న మండల ప్రజలకు ఎంత నష్టమో ప్రజా ప్రతినిధులు ఆలోచించాల్నా లేదా అని ప్రజలు నిలదీస్తున్నారు. పట్టణంలో గ్రీనరీ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం జరిగిందని,ఆలేరు కు వంద పడకల ఆసుపత్రి మంజూరు అయిన,ఈ ఆసుపత్రిని ,ఆలేరు ఎమ్మెల్యే గ సునీత రెడ్డి వేరే మండలానికి తీసుకు పోయారని, ప్రతిదీ ఆలేరు కు శాంక్షన్ అయిన వాటన్నిటినీ వేరే ప్రాంతానికి తరలించుకుపోతే ,ఆలేరు అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేసినట్లా వివక్షతకు గురి చేసినట్లా ప్రజలు ముఖ్యంగా యువత,విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయిందని ,ఎమ్మెల్యే ,2021 లో ఆలేరు లో ప్రకటించిందని,ఈ మధ్య కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఆరు రెవెన్యూ డివిజన్ లను ప్రభుత్వం ప్రకటించింది.కానీ,ముందుగా ప్రకటించిన ఆలేరు మాత్రం రెవెన్యూ డివిజన్ కు నోచుకోలేదు.ఆలేరు రైల్వే గేట్ పడావు పడి,నాలుగు సంవత్సరాలు దాటింది.గేట్ మూసి వెయ్యడం మూలంగా,ప్రజలకు ముఖ్యంగా ఆలేరు పట్టణ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.ఎమ్మెల్యే కి పట్టింపు లేకనే వివక్షకు, ఈ ప్రాంతం గురైందని, ఇంత వివక్షత కారణంగానే ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తుంది.ఆలేరు లో ఎనకటి కాలం(ఆలేరు సమితి, తాలూకా గా ఉన్న సమయంలో)నుండి ఉన్న ఆర్ అండ్ బీ కార్యాలయం,ఇంకా అనేక ప్రభుత్వ కార్యాలయాలను ఆలేరు నుండి వేరే ప్రాంతానికి తీసుకుపోవడం ఆలేరు ను అభివృద్ధి చేసినట్లుగా ఎలా అవుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వేసిన ఓట్లను బట్టి చూస్తే తెలుస్తుంది. ప్రజా వ్యతిరేక నిర్ణయాల కారణంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు సైతం, బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు పని చేయలేదు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం 2001 నుండి ఆలేరులో బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్నప్పటికీ, 2023 ఎన్నికలు బిఆర్ఎస్ అచ్చు రాలేదని చెప్పాలి. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ,ముఖ్యమంత్రి కేసీఆర్ గొంగిడి. సునీతకు బదులు,గొంగిడి మహేందర్రెడ్డి లేదా ఇతరులకు గెలిచే సీటని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని, ఎమ్మెల్యేగా సునీత గెలవ గెలవచ్చు,గెలవక పోవచ్చు అని ప్రచారం విస్తృతంగా జరిగింది.

## యువతకు క్రీడలు ఎంతో అవసరం

- కలెక్టర్ ఆర్వి.కర్ణన్

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**

నేటి యువతకు ఎక్కువగా క్రీడలు, గేమ్స్ అవసరమని, దాని వలన మాత్రమే శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసము వస్తుందని, తల్లిదండ్రులు చదువు మాత్రమే కాకుండా ఆటలపై కూడా పిల్లలని పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ కోరారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు కరాటే వలన వ్యక్తిగత ధైర్యంతో పాటు శారీరక దృఢత్వం అభివృద్ధి చెందుతుంది. అందువలన బాలబాలికలందరూ పాల్గొనాలని తెలిపారు. తాను కూడా ప్రతిరోజు షెటిల్, వాలీబాల్ ఆడుతానని పేర్కొన్నారు. బాలబాలికలు అందరూ ఏదో ఒక ఆటలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వం అభివృద్ధి చెందుతుందని, నేటి యువత ఎక్కువగా సెల్ ఫోన్లతో కాల యాపన చేయటం వలన శారీరక దృఢత్వం అనేది ఉండడం లేదని అన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రెటరీ జి. వాసుదేవ రావు, నల్లగొండ జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి దాసోజు నరసింహ చార్యులు, మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కే. నర్సిరెడ్డి, అబ్జర్వర్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యా యులు వి. రవీందర్, విమల, నాగరాజు, ధర్మేందర్‌రెడ్డి శంభులింగం ,వెంకట్ ,శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాలు, బ్రహ్మయ్య, దేవేందర్ రెడ్డి, గఫార్, కవిత, శ్రీనివాసరావు, యాదయ్య షరీఫ్,కరాటే కోచ్ లు, వివిధ జిల్లాల కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు.




## కేసీఆర్‌ను కలిసిన జలంధర్‌రెడ్డి

**నవతెలంగాణ-చిట్యాల టౌన్**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గోధుమగడ్డ జలంధర్ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయనకు సూచించారని జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



# భర్తను చంపిన భార్య

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

వివాహేతర సంబంధంతో భార్య ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన డీవిజన్ ఏసీపీ వై.మొగిలయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. చౌటుప్పల్ పట్టణంలోని వెంకటరమణకాలనీలో నివాసం ఉంటున్న రమావత్ శ్రీను అలియాస్ వెంకటేశ్వర్లును(38) ప్రియుడితో కలిసి హత్య చేశారు. పట్టణంలో లింగారెడ్డిగూడెంలో నివాసముంటున్న మాతంగి మహేశ్‌తో రమావత్ సరోజ వివాహేతర సంబంధం పెట్టుకుంది. వారికి వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉండడడంతో అతని అడ్డుతొలగించుకునేందుకు ప్రియుడు మహేశ్ తాడు తెమ్మని చెప్పింది. ప్రియుడు తాడు తీసుకురాగా ఇద్దరు కలిసి వెంకటేశ్వర్లు మెడకు చుట్టి చంపారు. నందగిరి పరమేష్ కు చెందిన అద్దె ఇంటి ఎదురుగా గర్దాసు బాలయ్య ఇంటి మెట్లపైన పడేసి వెళ్లిపోయారు.మృతునికి ఒక అమ్మాయి అబ్బాయి ఉన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు అంకిరెడ్డిగూడెంలో మాతంగి మహేష్ తో అద్దె రూమ్ లో ఉండగా పోలీసులు సమాచారం తెలుసుకొని పట్టుకున్నారు.ే కేసును చేదించి నిందితులను పట్టుకొని కోర్టుకు రిమాండ్ పంపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్ సబ్ ఇన్స్పెక్టర్లు కే. యాదగిరి,ధనుంజయ పాల్గొన్నారు




## అమ్మనబోలులో ఫలించని బీఆర్ఎస్ ఎర

- మండలం చేస్తామని సీఎం, మంత్రి హామీ ఇచ్చినా మొగ్గుచూపని ఓటర్లు
- వేముల వీరేశంకు 931 మెజారిటీ

**నవతెలంగాణ-నార్కట్ పల్లి**

అసెంబ్లీ ఎన్నికల ముందు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామాన్ని 15 గ్రామాలతో కలిపి మండలం చేస్తామని ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ఎన్నికల ఎరవేసి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఆ 15 గ్రామాల ప్రజలు, అమ్మనుబోలు గ్రామ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విశ్వసించలేదు. రామన్నపేట నార్కట్‌పల్లి మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంకు పట్టం కట్టారు. అమ్మనబోలు గ్రామపంచాయతీలో నాలుగు బూతులలో వేముల వీరేశంకు 931 మెజార్టీ ఆదిక్యం లభించింది. బూత్ నెంబర్ 112లో వేముల వీరేశంకు 227, చిరుమర్తి లింగయ్యకు 121బూత్ నెంబర్ 113లో వేముల వీరేశంకు 425, చిరుమర్తి లింగయ్యకు 231 బూత్ నెంబర్ 114లో వేముల వీరేశంకు 659, చిరుమర్తి లింగయ్యకు 244బూత్‌నెంబర్ 115లో వేముల వీరేశంకు 321, చిరుమర్తి లింగయ్యకు105 మాత్రమే వచ్చాయి. అమ్మనబోలు గ్రామంలో వేముల వీరేశం 1632 ఓట్లు పోలయ్యాయి చిరుమర్తి లింగయ్యకు 701 ఓట్లు, వచ్చాయి. ఆ గ్రామంలో 931 లీడ్ రావడం పై సర్వత చర్చ కొనసాగుతుంది. పల్లెట పహాడ్, బెండల్ పహాడ్ ,బాకీ గూడెం గ్రామంలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంం కు ఆ గ్రామ ప్రజలు పట్టం కట్టారు.



## మండలంలో కాంగ్రెస్‌దే హవా

**నవతెలంగాణ-మోతె**

కాంగ్రెస్ 29 గ్రామాల లో 26 గ్రామాలలో మెజార్టీ సాధించింది.మూడు గ్రామాల్లో బీఆర్ఎస్ ముందంజలో ఉంది.కాంగ్రెస్ పార్టీకి 17691 బీఆర్ఎస్‌కు 12150 ఓట్లు వచ్చాయి.అప్పనగూడెంలో 90 కూడలిలో 154, ఉర్లుగొండలో 514, తుమ్మగూడెంలో 165,నర్సింహాపురంలో 405, కరక్కాయలగూడెంలో 24 మెజార్టీ లభించింది.నేరేడువాయిలో 39, గోపతండాలో 390, అన్నారు గూడెంలో 136 లభించింది.ఇవాళపురంలో 201, బోడబండ్లగూడెంలో 35, రాంపురంతండాలో 375, నాగయ్యగూడెంలో 88 ,బుర్కచర్లలో మెజార్టీ 373 లభింది.గోల్‌తండాలో 204, సిరికొండలో 388, లాల్‌తండాలో 151, బీక్యాతండాలో 86, నామవరంలో 650, రాఘవపురంలో 233 మెజార్టీ లభించింది.రాఘవపురం స్టేజి గ్రామంలో 160,మోతెలో 289,హుసేనాబాదలో 106 ,తుమ్మలపల్లిలో 125 మెజార్టీ లభించింది.మామిళ్లగూడెంలో 204, కొత్తగూడెంలో 121 మెజార్టీ సాధించింది.రావిపాడు 64 సర్వారంలో 78, బళ్ళుతండాలో బీఆర్ఎస్ మెజార్టీ ఉంది.బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ 5532 ఓట్లు అధికంగా సాధించింది.

## ఘనంగా అనగాష్టమి వ్రతం

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో మంగళవారం శ్రీ అనగాష్టమి వ్రతములు ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ జ్యోతి వెలిగించి వ్రతములను ప్రారంభించారు. గురుస్వామి జానకిరాముడు పర్యవేక్షణలో అనఘాష్టమి వ్రతము.. చేపట్టారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు వ్రతములలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మట్టయ్య, సోమన్న, అంజిబాబు, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'బీర్ల ఐలయ్యకు అభినందనలు'

**నవతెలంగాణ - రాజాపేట**

ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన బీర్ల ఐలయ్యకు రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల తరుపున రాష్ట్ర ఉపకులాల కన్వీనర్ పిల్లుట్ల పశుపతి అభినందనలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఉన్న చిందు కళాకారులు ప్రాచీన సంప్రదాయ కళలను వారి కుటుంబాలకు బాసటగా అభివృద్ధిలో తోడుగా ఉండి ఈ ఉపకులాల ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తారన్నారు. అదేవిధంగా కళా భవనం నియోజకవర్గంలో ఏర్పాటుతో పాటు బుడిగ జంగాలు, బైండ్ల,డెక్కలి, మొచి, తదితర ప్రజల అభ్యున్నతి కోసం అనేక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల రాజలింగం, కార్యదర్శి మంగేశ్, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, గడ్డం శ్రీనివాస్, వెంకటేశ్,ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వికలాంగులందరికీ మేలు జరగాలి

**నవతెలంగాణ- రామన్నపేట**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని వికలాంగులందరికీ మేలు జరగాలని, ఆ దిశగా ప్రభుత్వం కృషి చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు అన్నింటిని అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారందరికీ ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 6000 రూపాయల పెన్షన్ అందజేయాలని, వికలాంగులకు నిరుద్యోగులకు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 2016 వికలాంగుల రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖల్లో వికలాంగుల రిజర్వేషన్ అమలకు చర్యలు తీసుకోవాలని, వికలాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# నోటా ఓట్లే 5,915 ..!

- ఈవీఎం ద్వారా 5851, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 64 ఓట్లు
- మొదటి స్థానంలో దేవరకొండ
- చివరి స్థానంలో మిర్యాలగూడ

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**

నోటా (నన్ ఆఫ్ ద యబో/ఎవరు నచ్చలేదు)కు కూడా నల్లగొండ జిల్లావ్యాప్తంగా అధిక ఓట్లే పడ్డాయి. ప్రతి ఈవీఎం బాక్స్ చివరన ఉండే నోటా గుర్తుకు తెలుసో.. తెలియకో కొందరు, అన్నీ తెలిసి ఏ అభ్యర్థి నచ్చని పరిస్థితిలలో మరికొందరు తమ అభిప్రాయాలను తెలిపేందుకు నోటా ఓట్లు వేస్తున్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికల్లో 5915 ఓట్లునమోదు కావడం గమనార్హం. ప్రతి ఏటా నోట ఓట్లు పెరుగుతూ వస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. 5915 నోట ఓట్లలో ఈవీఎం ద్వారా పడ్డ నోట ఓట్లు 5851 ఉండగా, పోస్టల్ బ్యాలెట్ ద్వారా పడ్డ నోట ఓట్లు 64 ఉన్నాయి. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాల పరిధిలో పడ్డ నోట ఓట్లలో దేవరకొండ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండగా.. మిర్యాలగూడ నియోజకవర్గం చివరి స్థానంలో ఉంది.




**నియోజకవర్గాల వారీగా..**

నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం 901 నోట ఓట్లు పడగా అందులో 873 ఈవీఎం ద్వారా 28 పోస్టల్ బ్యాలెట్ ద్వారా పడ్డ ఓట్లు ఉన్నాయి. మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి 849 ఓట్లలో 844 ఈవీఎం ఓట్లు కాగా 5 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించి 969 ఓట్లు ఉండగా 961 ఓట్లు ఈవీఎం ద్వారా 8 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి 557 ఓట్లు ఉండగా అందులో 521 ఈవీఎం ద్వారా ఆరు ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వచ్చిన ఓట్లు ఉన్నాయి. దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి 1613 ఓట్లు ఉండగా అందులో 1607 ఈవీఎం ద్వారా వచ్చిన ఓట్లు ఉండగా 6 ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం ఓట్లు 1056 ఉండగా అందులో 1045 ఈవీఎం ఓట్లు కాగా 11 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**



పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎంపీపీ తాడూరి వెంకట్రెడ్డి కోరారు. మంగళవారం చౌటుప్పల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో అన్ని ప్రభుత్వ డిపార్మెంట్లో పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు.ఫిబ్రవరి 2 తేదిన సర్పంచ్ల పదవీకాలం పూర్తి అవుతున్న సందర్భంగా వారి బిల్లులు తక్షణమే ఎంబిలు చేయాలని అధికారులకు ఆదేశించారు.పంతంగి సర్పంచ్ బాతరాజు సత్య మాట్లాడుతూ 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సూచించారు.ఈ బిల్లు సర్పంచ్లకు పూర్తి వ్యతిరేకంగా ఉందని ఆయన అన్నారు.సర్పంచులు అప్పులతో చనిపోతున్న చరిత్ర దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ నిధులు వస్తున్నా యంటే కేంద్ర ప్రభుత్వ నిధులు తప్ప మరొకటి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి సర్పంచ్లకు న్యాయం చేయాలని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేక పోయిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద కొండూరు సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్ మాట్లాడు తూ గ్రామపంచాయతీ నిధులు కరెంటు బిల్లులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ల మెయింటెన్స్ చేయించడా నికి సరిపోయయాని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలతో కాలం వెలదీసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.దండు మల్కాపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 72 ఉంటే 68 ఇండ్లు ఇచ్చారని మరో 4 ఇండ్లు కేటాయించిన పెండింగ్లో పెట్టారని తాదురి వెంకట్ రెడ్డి అన్నారు.నూతనంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది కనుక ప్రతి ఒక్క వర్గాలకు సమన్యాయం సామాజిక న్యాయం అందుతుందని మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,ఎంపీడీవో సందీప్ కుమార్,ఎంపీఓ నరసింహారావు,పంచాయ తీరాజ్ డిఈ ఎంపీటీసీలు చిట్టెంపల్లి శ్రీనివాసరావు, బద్దం కొండల్ రెడ్డి సర్పంచ్లు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వీఎన్ జీవితం నేటితరానికి ఆదర్శం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

**నవతెలంగాణ-సూర్యాపేట**



పేద ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు మల్లు వెంకట నర్సింహారెడ్డి(వీఎన్)ని ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ నేటి యువతరానికి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మల్లు వెంకటనర్సింహారెడ్డి 19వ వర్థంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జమీందారు,జాగీర్దారులు,దొరలకు వ్యతిరేకంగా జరిగిన సాయుధపోరాటంలో ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు.పాలకులు, పెట్టుబడి దారులు ఓటును సరుకుగా మారుస్తారని వీఎన్ అనేకమార్లు చెప్పేవారని,నేడు భౌతికంగా కనిపిస్తుందన్నారు. నేటి సమాజంలో ఒక పక్క సంక్షేమపథకాలు పేద ప్రజలకు ఇస్తున్నామని చెబుతూనే మరోపక్క వివిధ పన్నుల పేర పేద, మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేసేందుకు పాలకులు మార్కెట్ శక్తులకు అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు. ఇంకా మహిళలు నిత్యం అణిచివేతకు గురవుతూనే ఉన్నారని తెలిపారు.ఆయన జీవితాన్ని నేటి యువతి,యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కే.యాదగిరిరావు, చెరుకు యాకలక్ష్మీ,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జె.నర్సింహారావు, పులుసు సత్యం, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్,సైదమ్మ, ఎల్గూరి జ్యోతి,ప్రజాసంఘాల నాయకులు ఎం.రాంబాబు, దేవరకొండ యాదగిరి,పాటల గోపి,చిత్రంభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

**నవతెలంగాణ-చౌటుప్పల్**



విద్యాభివృద్ధికి దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ కృషి ఎంతో అభినందనీయమని పంతంగి గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ కంపెనీ ఆవరణలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్పుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాతరాజు సత్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివీస్ కంపెనీ జనరల్ మేనేజర్స్ పెండ్యాల సుధాకర్, బాలకిశోర్లతో కలిసి ఆయన విద్యార్థులకు స్కాలర్షిప్పులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివీస్ వారు పరిసర గ్రామాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాలు, విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటునందిస్తున్నారని కొనియాడారు. దివీస్ కంపెనీ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 57 మంది మెరిట్ విద్యార్థులకు రూ.9,02,840 విలువ గల స్కాలర్షిప్పులు అందజేశామని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించి, వారు ఉన్నత స్థాయిలో ఉండే విధంగా సహకరించడానికి దివీస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు సీహెచ్.వీరయ్య, కె.శివప్రసాద్, వల్లూరి వెంకటరాజు, బి.గోపి, జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతా

- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**నవతెలంగాణ-దేవరకొండ**




ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతానని బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దని, అధైర్యపడొద్ద నీ అండగా ఉంటానని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. రాజకీయంలో గెలుపు, ఓటములు సహజం ఉన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని అన్నారు.మంగళవారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూనా ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చామని వారిని కాపాడడంలో ముందుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో,పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వాడిత్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, కంకణాల వెంకట్ రెడ్డి, ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ కేతావత్ బాలు, మారుపాకుల సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, లోకసాని తిరపతయ్య, రమావత్ దాస్రు నాయక్, రాజినేని వెంకటేశ్వర్ రావు, వెల్లుగురి వల్లపు రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు, రమావత్ రమేష్ నాయక్, ఉజ్జిని విద్యాసాగర్ రావు, కేసాని లింగారెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, మునగాల అంజి రెడ్డి, రేటినేని ముత్యపు రావు,నరేందర్ రావు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా గెలుపోటములపై చర్చ

- కోదాడలో బీఆర్ఎస్ ఓటమికి కారణాలు ఎన్నో..!
- అసమ్మతేనా బొల్లం ఓటమికి కారణం...
- చివరిలో పట్టణవాసులను పట్టించుకోకపోవడం
- సర్వేలతో కుదెలా? ...
- కరపత్రాలు వెలుగులోకి రావడమా?

**నవతెలంగాణ-కోదాడరూరల్**



అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల గెలుపు ఓటములపై ఎక్కడ చూసినా నియోజకవర్గం ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు.అసమ్మతి వర్గం వల్లనే అనేకమంది బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్లో భారీ ఎత్తున చేర్పించడం. అంతేకాకుండా అసమ్మతి వర్గం సమావేశాలు పెట్టిమరి మల్లయ్యయాదవ్కు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇస్తే ఓడిస్తామని బాహాటంగా చెప్పడం, అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేయడం ఆ పార్టీకి కలిసి వచ్చింది. అంతేకాకుండా ఆయనకు తెలిసిన నాయకులందర్ని కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం బీఆర్ఎస్ ఓటమికి ముఖ్య కారణమని, ఇంత జరుగుతున్న బొల్లం మల్లయ్యయాదవ్ వారితో మాట్లాడడానికి కూడా ప్రయత్నించకపోవడం వంటి అంశాలు కూడా నష్టం కలిగించినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

**సర్వేలతో కుదేలు...**

గెలుపోటములు తర్వాత సంగతి కానీ సర్వేలతో కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓడిపోతుందని ప్రతి సర్వే రావడంతో బీఆర్ఎస్ నాయకులు ఒకింత ఆందోళనకు గురయ్యారు ఎన్నికల ముందు రోజు కాంగ్రెస్ ఓటర్ల వద్దకు వెళ్లగా అధికార పార్టీ మాత్రం చివరి నిమిషంలో తమ వద్ద ఆర్థికవనరులు లేవని స్వయంగా అభ్యర్థి విలేకర్ల సమావేశంలో సమావేశం పెట్టి చెప్పి చేతులెత్తేయడం తీవ్ర నష్టం కలిగించిందని చర్చించుకుంటున్నారు.

**పోటాపోటీగా కరపత్రాల పంపిణీ...**

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా కరపత్రాలను దినపత్రికలలో పెట్టించి మరీ ఇంటింటికి పంపిణీ చేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ మొదట చేసిన పని వారికే తలనొప్పిగా మారింది.బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను పూసగుచ్చినట్లు గా కాంగ్రెస్ పార్టీ కరపత్రంలో రాయడంతో అవి ప్రజలకు చేరడంతో నియోజకవర్గంలో పెద్ద చర్చ కు తావిచ్చింది. మట్టి విషయంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి టోకెన్లు పెట్టడం ,పోలీసు వ్యవహారాల్లో సదరు ప్రజాప్రతినిధి మితిమీరిన జోక్యం చేసుకోవడం, మున్సిపాలిటీ ఉద్యోగాల్లో అధికార పార్టీ నేతల వసూళ్లు వంటి కారణాలు బీఆర్ఎస్పై వ్యతిరేకత పెరగడానికి కారణమైనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో మొత్తం పోలైన ఓట్లు 40096 కాగా బీఆర్ఎస్ పార్టీకి 9,430 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 30,666 ఓట్లు వచ్చాయి. ఇవి చాలు ఎంత వ్యతిరేకదా ఉందో అర్థమవుతుందని ప్రజలు జోరుగా చర్చ సాగిస్తున్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**



ఉపాధ్యాయులు దాతగా మారి విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించడం అభినందనీయమని మండల పరిషత్ అధ్యక్షురాలు నూకల సరళ హనుమంతరెడ్డి అన్నారు. మండలంలోని జప్తి వీరప్ప గూడెం ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి 15 వేల రూపాయల సొంత ఖర్చులతో క్రీడా దుస్తులు ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి గారి చేతులమీదుగా బహుకరించారు. ఈ ఆమె సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలలో కూడా రాణించాలని అటువంటి అవసరాలను గుర్తించి ప్రధానోపాధ్యాయులు క్రీడా దుస్తులు సమకూర్చడం అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పెలపోలు తిరుపతమ్మ, ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి, శ్రవణ్, ఆడోతు వెంకన్న, వెంకటేశ్వర్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ సహాయక చర్యల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్

**నవ తెలంగాణ -భువనగిరి రూరల్**

తుఫాను వర్షాల కారణంగా సహాయక చర్యల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08685- 293316 ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే మంగళవారం ప్రకటనలో తెలిపారు. తుఫాను కారణంగా ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన సహాయం కోసం వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.









## మాజీ సర్పంచి బాలయ్య మృతికి సంతాపం

**నవతెలంగాణ-రాజాపేట**

మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బీజేపీ సీనియర్ నాయకులు బిలకుదురు బాలయ్య మరణించగా మంగళవారం కుటుంబానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల అధ్యక్షుడు కాయితి బాలరెడ్డి,ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి రగావుల నరేందర్, పాల సొసైటీ చేర్మెన్ గాండ్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిని శిక్షించండి

**నవతెలంగాణ-చింతపల్లి**



మదంతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిని శిక్షించి ప్రభుత్వ భూములను కాపాడాలని గౌడ సంఘం జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌని సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడు గొల్లపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్త సమావేశంలో వారు మాట్లాడుతూ వాల్పోస్టర్ అతికించుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅభివృద్ధి విరోధకులకు బ్యాంకు దోపిడీ దారులకు భూగోబ్ జాతర్లకు వ్యతిరేకంగా పోరాడాలని వారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ఎక్కడ అమలు కాలేదని కేవలం బి ఆర్ ఎస్ కార్యకర్తలకే చెందాయని వారన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లో పెట్టి కొట్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు అన్నారు. మానవత్వం లేని ఎమ్మెల్యే అటు ఇటు కేసు పెట్టడం ఏంటని వారన్నారు. వాడు మనోడే వీడు మనోడే అని పిత్తం దారులు చేయడమేందని వారు అన్నారు. రౌడీయిజం రాజ్యమేరిందని రౌడీయిజానికి ప్రజలు తన గుణపాలన చెప్పారని వారు అన్నారు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన నేనావత్ బాల్నాయక్ కు అత్యధిక మెజార్టీతో గెలిపించిన చింతపల్లి మండల కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైన నిరుపేదలకు అందించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ వార్డ్ నెంబర్ బుర్రి యాదయ్య గౌడ్తదితరులు ఉన్నారు.

## జిల్లాపై మిచౌంగ్

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వాన
- జిల్లావ్యాప్తంగా 145.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- రైతులకు తీవ్ర నష్టం

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

మిగ్ జాం తుఫాన్ ప్రభావం నల్లగొండ జిల్లాపై కూడా పడింది. దీంతో జిల్లావ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు అధికారులు తెలిపిన లెక్కల ప్రకారం 145.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యధికంగా దామరచర్ల మండలంలో 14.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా గుండ్లపల్లి లో 0.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

**మండలాల వారీగా వర్షపాతం వివరాలు :** దామరచర్ల, త్రిపురారం మండలాలలో 14.1 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కాగా అనుముల, అడవిదేవులపల్లిలో 11.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. తిరుమలగిరి సాగర్ 10.3, మాడుగుల పల్లి లో 9.3, మిర్యాలగూడ 8.0, చందంపేట 7.9, శాలిగౌరారం 7.0, పీఏ పల్లి 5.9, తిప్పర్తి 5.3,నార్కెట్పల్లి 4.9, నకిరేకల్, నిడమనూరు లో 4.3, కేతేపల్లి 3.8, కట్టంగూరు 3.2, కొండమల్లపల్లి 2.8, గుర్రంపాడు 2.4, గట్టుప్పల్ 2.0, మర్రిగూడ 1. 8, చింతపల్లి 1.7, నల్లగొండ, చండూరు లో 1.6, మునుగోడు, చిట్యాల లో 1.5, కనగల్ 1.3, నాంపల్లి, దేవరకొండ 0.8,గుండ్ల పల్లి లో 0.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.కాగా పెద్దవూర, వేములపల్లి,నేరేడు కొమ్ము లో నమోదు కాని వర్షపాతం.

**నష్టాన్ని మిగిల్చే వాన..** జిల్లావ్యాప్తంగా సాగు చేస్తున్న పత్తి చేతికి వచ్చే దశలో అకాల వర్షం వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ వరి పంట కూడా రైతుల చేతికి రాలేదు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న 14 వేల టన్నుల ధాన్యం తడిసిపోయే అవకాశం ఉంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఈనెల 10 లేదా 12వ తేదీలోపు పూర్తిగా కొనుగోలు చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే రైతులు మాత్రం తమను ఇబ్బంది పెట్టకుండా తడిసిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర కల్పించికొనుగోలు చేయాలని కోరుతున్నారు.